# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం 18-11-2025 | పేజీలు : 9




8లో

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అనైతిక పద్ధతులు అవలంబించింది


* మాజీ తెలంగాణ ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ విమర్శ



## కారు అదుపుతప్పి ఒకరి మృతి



8లో







# విచ్చలవిడిగా ఏరులై పారుతున్న కల్తీ కల్లు...?

- మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు నిద్ర లేస్తారా లేదా?
- ఎక్సైజ్ శాఖ అటువైపు ఊసే లేదు..?
- విచ్చలవిడిగా కల్తీతో కుటుంబాల్లో కల్లోలం..!
- పేద మధ్యతరగతి వాళ్ళు టార్గెట్ చేస్తున్నవైనం..?
- యువత వ్యసనానికి అలవాటు..?
- పట్టించుకోని ఎక్సైజ్ శాఖ..?
- తనిఖీల పేరుతో కాలయాపన..?
- కల్తీ బాబులకు మూడు పువ్వులు ఆరు కాయలు

5లో



# మహాదేవ్ పల్లిలో
## అఖండ హరినామ సప్తాహ ముగింపు

గాంధారి, నవంబర్ 17 (ప్రజాజ్యోతి) : గాంధారి మండలంలోని మహాదేవ్ పల్లి గ్రామంలో గత కొద్ది రోజులుగా సాగిన అఖండ హరినామ సప్తాహ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య సోమవారం ముగిసింది. సప్తాహ ముగింపు సందర్భంగా గ్రామస్థులు కలుషాల భోనాల ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. పండరిపూర్ విఠలేశ్వర దేవుని పల్లకి సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించగా, భజనలు, హరినామ సంకీర్తనలతో గ్రామం అంతట భక్తిరసమయం అలుముకుంది. ఈ కార్యక్రమంలో పండరిపూర్ భక్తులు, మహిళలు, మహారాజులు, మహేషులు సహా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రం పరిశీలన

* ఏఈఓ రాకేష్

రామారెడ్డి, నవంబర్ 17 (ప్రజా జ్యోతి) : రామారెడ్డి మండల కేంద్రంలో ప్రారంభమైన కొనుగోలు కేంద్రాలను సోమవారం ఏఈఓ రాకేష్ పర్యవేక్షించారు. కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. తెచ్చిన ధాన్యాన్ని తేమ శాతం తగు విధంగా ఉండేల రైతులు జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు తేమ శాతం ఉండేలా, సన్నరకం దాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం బోనస్ రైతులకు చెల్లించడం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని తెలిపారు. వాతావరణ దృశ్య రైతులు పాలిథిన్ కవర్లను కప్పి ధాన్యాన్ని భద్రంగా ఉంచుకోవాలని పలు సూచనలు చేయడం జరిగింది.



## జావెలిన్, షాట్ పుట్ లో
# కే టి ఎస్ విద్యార్థినుల ప్రభంజనం

గాంధారి, నవంబర్ 17 (ప్రజాజ్యోతి) : కామారెడ్డి జిల్లాలోని ఇందిరా గాంధీ స్టేడియంలో సోమవారం జరిగిన అస్మిక ఖేలో ఇండియా టాలెంట్ హంట్ లో గాంధారి మండలానికి చెందిన కేటీఎస్ విద్యార్థినులు ప్రతిభ చాటారు.కేటీఎస్ పాఠశాల 6వ తరగతి విద్యార్థిని బస్సీ గురువాణి జావెలిన్ త్రో విభాగంలో ప్రథమ స్థానం సాధించి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. అలాగే 8వ తరగతి విద్యార్థిని బర్దావల్ రషిత షాట్‌పుట్ విభాగంలో ద్వితీయ స్థానం పొంది వెండి పతకం గెలుచుకుంది. విద్యార్థినుల ఈ విజయంపై పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. రాబోయే ఒలింపిక్ అర్హత పోటీల్లో మరోసారి ప్రతిభ చాటి గాంధారి మండలానికి మంచి పేరు తేవాలని ప్రిన్సిపాల్ పరశురామ్, డైరెక్టర్ హరిసింగ్, సూరత్‌రామ్, విజయ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# సహకారంతో సమృద్ధి సాధించాలి

* దేశవ్యాప్తంగా సహకార వారోత్సవాలు 14 నుండి 20 వరకు
* త్రిభువన సహకార యూనివర్సిటీ దేశ సహకార రంగానికి శుభ సూచకం



బిక్కనూరు, నవంబర్ 17 (ప్రజాజ్యోతి) : బిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ప్రాథమిక సహకార సంఘాల ఆవరణలో చైర్మన్ రాజా గౌడ్ భారత జాతీయ సహకార యూనియన్ న్యూఢిల్లీ వారు సూచించిన ప్రకారంగా 72వ అగ్రభారత వారోత్సవాలు నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి తెలంగాణ సహకార యూనియన్ హైదరాబాద్ ప్రిన్స్ ముఖ్య వెంకన్న హాజరై సభ్యులందరికీ శుభాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర సహకార శాఖ మంత్రి అమిత్ షా గుజరాత్ లో త్రిబుల్ వన్ సహకారిత్రిబుల్ వన్ సహకారి విజయ బావుటా అని, సహకారం ద్వారా సమృద్ధిని సాధించాలి అనే లక్ష్యంతో అందరూ ముందుకు సాగాలని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిర్దేశాల ప్రకారం కొనసాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతులు ఆర్గానిక్ సాగు విస్తరణ, రైతుల ఆదాయ వృద్ధి, వ్యాపార అవకాశాల బలోపేతానికి ప్రణాళిక రూపొందించాలని సమావేశంలో తెలిపారు. సహకార సంఘాల స్థాపనకు మార్గదర్శకులు జవహర్ లాల్ నెహ్రూ కాబట్టి ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు సహకార వారోత్సవాలు దేశవ్యాప్తంగా అన్ని రకాల సహకార సంఘాలతో నిర్వహించుకుంటున్నామన్నారు. సహకార సంఘాల ద్వారా బీదరిక నిర్మూలనకు బాటలు వేయవచ్చని ఆయన తెలిపారు. సహకార సంఘాల ద్వారా సమృద్ధి సాధించాలని, ప్రతి రైతు తమ అభిప్రాయాలను సంకార సంఘాల దృష్టికి తీసుకురావాలని, ప్రతి ఒక్కరి అభిప్రాయానికి విలువ నిలిచి కొత్త ఆవిష్కరణలు చేయడంలో సహకార సంఘాలు ముందు ఉంటాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ క్లస్టర్ ఆఫీసర్ రమేష్,సీనియర్ ఇన్స్పెక్టర్ ఆడిటర్ పి సురేష్, సంఘ డైరెక్టర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఉపాధ్యక్షుడు గుడిసె విట్టల్, సభ్యులు, అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రియాంక, మరియు రైతులు పాల్గొన్నారు.

# తిప్పారం తాండాలో కోదండరామచంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

గాంధారి, నవంబర్ 17 (ప్రజాజ్యోతి) : గాంధారి మండలంలోని తిప్పారం తాండాలో నిర్మాణంలో కొనసాగుతున్న శ్రీ శ్రీ శ్రీ కోదండరామచంద్ర స్వామి ఆలయం అభివృద్ధికి బూర్గుల్ మాజీ సర్పంచ్ జాదవ్ శివాజీరావు రూ. 25,116/ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు శాలువా కప్పి సన్మానించారు.ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి కావాలని, శ్రీ శ్రీ శ్రీ కోదండరామచంద్ర స్వామి వారి మరియు శ్రీ చిన్నజీయర్ స్వామి వారి మంగళాశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని శివాజీరావు ఆకాంక్షించారు.



# రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు




సదాశివనగర్, నవంబర్ 17 (ప్రజాజ్యోతి) : జిల్లా రవాణా అధికారి డిటిఓ జె. శ్రీనివాస్ ఆదేశాల మేరకు సదాశివనగర్ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం రోడ్డు భద్రత మరియు మాదకద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. స్టూడెంట్ కౌన్సిలర్ మరియు కామర్స్ లెక్చరర్ కె.యస్. జె.తేజ నిర్వహణలో ప్రిన్సిపాల్ ఎస్. శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు వి ఐ వి ఐ కె. మధుకర్, స్నిగ్ధ, ఎండీ. ఇర్షాద్, కృష్ణతేజ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రాముఖ్యతను వివరించారు. ఎ ఏం వి ఐ ఎండీ. ఇర్షాద్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ప్రధమ చికిత్సపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత, గుడ్ సమారిటన్‌కు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరాన్ని హితవు పలికారు. తల్లిదండ్రులు కూడా హెల్మెట్ ధరించే అలవాటు ఉండేలా చేయడం పిల్లల బాధ్యత అని గుర్తుచేశారు. ఏ ఎం వి ఐ స్నిగ్ధ మాట్లాడుతూ.. కళాశాల జాతీయ రహదారి పక్కన ఉన్న నేపథ్యంలో విద్యార్థులు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. తోటి విద్యార్థుల్లో ఎవరైనా మాదకద్రవ్యాలకు బానిసలైనట్లు గమనిస్తే వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ , స్టాఫ్ మరియు విద్యార్థులు తమ కాలేజీకి బస్ షెల్టర్ లేనందున తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ఒక బస్ షెల్టర్ ఏర్పాటు చేయవలసిందిగా జిల్లా రవాణా అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## భక్తులతో కిటకిటలాడిన సిద్ధరామేశ్వరాలయం

భిక్కనూరు, నవంబర్ 17 (ప్రజాజ్యోతి) : భిక్కనూరు పట్టణంలో గల శ్రీ స్వయంభు సిద్ధ రామలింగేశ్వర ఆలయం కార్తీక మాసంలో చివరి రోజు కావడంతో భక్తులతో ఆధ్యాత్మిక శోభ తో విరాసిల్లింది. జిల్లా నుండి కాకుండా ఇతర జిల్లాల నుండి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారికి విశేషాలు పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్రీధర్ మాట్లాడుతూ... భక్తుల సౌకర్యార్థం అన్ని సౌకర్యాలను సమకూర్చం అన్నారు శ్రావణమాసం ప్రతిరోజు కూడా నిత్య అన్నదానాలతో భక్తులకు సేవలను అందించామని ఆయన తెలిపారు.



## అంతరాష్ట్ర షోటా కన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీల్లో చిన్న మల్లారెడ్డి పాఠశాల విద్యార్థులకు సిల్వర్ మెడల్

కామారెడ్డి రూరల్, నవంబర్ 17 ప్రజా జ్యోతి : నకిరేకల్ పట్టణము నల్లగొండ జిల్లాలో జరిగిన జె కె ఏ ఐ అసోసియేషన్ నిర్వహించిన అంతరాష్ట్ర షోటఖాన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీలలో పిఎం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ఎనిమిది మంది పాల్గొనడం జరిగినది .అద్భుతమైన ప్రదర్శన కనబరిచి అందే నిత్య మరియు పాస్కంటి నిహారిక గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. అలాగేఅందే రితిక, రావుల హిమబిందు ,పెట్టి గాడి మోక్షజ్ఞ మరియు నస్కంటి మేఘవర్ణ సిల్వర్ మెడల్స్ సాధించారు. రెడ్డి సహస్ర పరసబోయిన నిత్య మెరిట్ బహుమతిని సాధించడం జరిగింది. వీరు పాఠశాలలో జరుగుతున్న సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమంలో భాగంగా శ్రీమతి సుమాంజలి బ్లాక్ సెకండ్ డి ఏ ఎన్ గారి ఆధ్వర్యంలో శిక్షణ పొందారు. వీరు చూపించిన ఈ ప్రతిభకి ప్రధానోపాధ్యాయులు సాయి రెడ్డి మరియు ఇతర ఉపాధ్యాయులు ప్రార్థన సమయంలో అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పరుగు పందెంలో సత్తా చాటుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



బిక్కనూరు, నవంబర్ 17 (ప్రజాజ్యోతి): భిక్కనూరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) కి చెందిన క్రీడాకారులు కామారెడ్డి జిల్లాలో జరిగిన ఏ ఎస్ ఎం ఐ టి ఏ హాలో ఇండియా అథ్లెటిక్ లీగ్ లో అండర్ 16 విభాగంలో నిరీక్షణ 600 మీటర్ల పరుగు పందెంలో విజయం సాధించి గోల్డ్ మోడల్ సాధించింది. జ్యోత్స్న 600 మీటర్స్ పరుగు పందెంలో విజేతగా నిలిచి బ్రో నజ్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా కోచ్ భరత్ మాట్లాడుతూ.... పరుగు పందెంలో ప్రతిభను చాటుతున్న విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, పరుగు పందాలలో పాల్గొని రాష్ట్రానికి, దేశానికి గర్వకారణంగా ఉంటానని, అతని ప్రయత్నానికి దాతలు, ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తే దేశం గర్వించే విధంగా తన ప్రతిభ చూపిస్తానని అన్నారు.




## జిల్లా స్థాయి పోటీల్లో గోల్డ్ మెడల్స్ సాధించిన ఆత్మకూర్ విద్యార్థులు

నాగిరెడ్డిపేట్ ,నవంబర్ 17 (ప్రజాజ్యోతి): అస్మిత కేలో ఇండియా కామారెడ్డి అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్(16) బాలికల విభాగంలో నాగిరెడ్డిపేట్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూర్ కు చెందినవిద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించినట్లు పిఈటి సంతోష్ తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం జిల్లాలో నిర్వహించిన 100 మీటర్ల పరుగు పందెంలో పాఠశాలకు చెందిన అనితా ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించిందని,అలాగే పాఠశాలకు చెందిన శ్వేత ట్రయాతలాన్ గోల్డ్ మెడల్,జావలింగ్ త్రో లో సిల్వర్ మెడల్ సాధించినట్లు ఆయన తెలిపారు.జిల్లా స్థాయి పోటీలలో గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జబీనా అభినందించి,తర్వాత జరగబోయే స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా శిబిరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికవ్వాలని ఆకాంక్షించారు.



## బాధిత కుటుంబానికి
# నిత్యావసర సరుకులు పంపిణీ

ఎల్లారెడ్డి, నవంబర్ 17 (ప్రజా జ్యోతి) : ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని నాలుగవ వార్డు వెంకటరామ్ నగర్ వడ్డెర కాలనీకి చెందిన దుండగుల ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో సోమవారం నాలుగో వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి నిత్యవసర సరుకులు బియ్యంతో పాటు కిరాణా సామాను సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబానికి ఎల్లయ్య అందరితో కలుపుగోలుతనంగా ఉండేవారని ఆయన మృతి చెందటం బాధాకరమని అన్నారు. విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి తీసుకెళ్లి ఎమ్మెల్యే కృషితో వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అజ్మీర గోవింద్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగం శ్రీనివాస్, కంచం సిద్ధిరాములు, ఎల్లు బాబు, రమేష్, రెనిల్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సును ఢీకొని యువకుడు మృతి

ఎల్లారెడ్డి, నవంబర్ 17 (ప్రజా జ్యోతి) : ఎల్లారెడ్డి మండల పరిధిలోని రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృత్యువాతపడ్డాడు. వివరాల్లోకి వెళితే ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డి మండల పరిధిలోని ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని హాజీపూర్ వద్ద కామారెడ్డి నుంచి ఎల్లారెడ్డి వైపు వెళ్తున్న బస్సు, లింగంపేట్ మండలం ముంబోజిపేట గ్రామానికి చెందిన చిన్న కాశిరాం తన ద్విచక్ర వాహనంపై అదే సమయంలో ఎల్లారెడ్డి వైపు వెళ్తుండగా



హాజీపూర్ వద్ద ఓ ప్రయాణికుడు డ్రైవర్ దింపేందుకు అకస్మాత్తుగా బ్రేకు వేయగా వెనుక నుంచి వస్తున్న చిన్న కాశిరాం ఆర్టిసి బస్సును ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన కాశీరాం అక్కడికక్కడే చనిపోయాడు. మృతుడికి భార్యతో పాటు ఒక కొడుకు ఒక కూతురు ఉన్నారు. మృతుడిని ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ బస్ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృతుడి అన్న పెద్ద కాశిరాం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇసుక తరలింపుకు ఏర్పాట్లు

నాగిరెడ్డిపేట్, నవంబర్ 17(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్ల కోసం నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం గ్రామంలోని పెద్ద వాగునుంచి ఇసుక తరలింపుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి పెద్దవాగును సందర్శించి, గ్రామంలోని గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ పోచారం పెద్దవాగులో ఇసుక నిల్వ ఉన్నందున మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు తక్కువ ధరకే ఇసుక అందించాలని, అనుమతులు పేరిట



ఇసుకను అక్రమంగా తరలించవద్దని గ్రామస్తులకు సూచించారు. అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ రాజేశ్వర్, ఆర్ఐ మహమ్మద్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, పోచారం గ్రామ అధ్యక్షులు కిరణ్ కుమార్, బీజేపీ నాయకుడు శ్రీకాంత్ గ్రామస్థులు పాల్గొన్నారు.



# గతుకుల రోడ్డు గాల్లో ప్రాణాలు

భిక్కనూరు, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) : భిక్కనూరు మండలం జంగంపల్లి నుండి తలమడ్ల వెళ్లే రహదారిలో సోమవారం ఉదయం 11:30 గంటల సమయంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనగా శివాయిపల్లి గ్రామానికి చెందిన పంబల హనుమన్లకు మరియు జంగంపల్లి గ్రామానికి చెందిన నీరెడీ శ్రీకాంత్ కు తీవ్ర గాయాలు కాగా ఘటనా స్థలాన్ని గమనించిన స్థానికులు 108 సమాచారం ఇవ్వగా శతకాత్రులు ఇద్దరినీ అత్యవసర చికిత్స నిమిత్తం కామరెడ్డి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.



# స్థానిక పోరు లో విజయం సాధిద్దాం

*** జిల్లా పరిషత్ మాజీ పవర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి**

రామారెడ్డి, నవంబర్ 17 (ప్రజా జ్యోతి) : జూబ్లీ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల కృషి ఫలితంగానే భారీ మెజారిటీ వచ్చిందని, వారిని ఆదర్శంగా తీసుకొని కాంగ్రెస్ శ్రేణులు స్థానిక పోరులో గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని సూచించారు. మండలంలోని రెడ్డిపేట తండాలో మాజీ జెడ్పిటిసి మాట్లాడుతూ వ్యక్తిగత, భేషజాలాలకు పోకుండా, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు లక్ష్యంగా పనిచేయాలని, పార్టీ కోసం కష్టపడిన ప్రతి కాంగ్రెస్ నాయకునికి, కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల నుండి మహిళకు ఉచిత బస్సు, రైతులకు రు రెండు లక్షల రుణమాఫీ, రు 500 కే గ్యాస్ సిలిండర్, ఉపాధ్యాయ నియామకాలు, ఉద్యోగ కల్పన, మహిళా సంఘాల బలోపేతం వంటి అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసిన తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రగోతం రెడ్డి, సల్మాన్, కుమ్మరి శంకర్, గంగావత్ రవి నాయక్, ఇర్షద్, దయానంద్, గంగావత్ బోజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

నాగిరెడ్డిపేట్, నవంబర్ 17 (ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలో నేడు ఎమ్మెల్యే పర్యటిస్తారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 12గంటలకు తాండూర్ గ్రామంలో నిర్వహించే సామూహిక సత్యనారాయణ వ్రతంలో పాల్గొంటారని, అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 63 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేస్తారని అలాగే విద్యుత్ షాక్‌తో మరణించిన వారికి ఎక్స్ గ్రేషియా చెక్కుల పంపిణీ చేస్తారని, కావున కావున కాంగ్రెస్ శ్రేణులు ఈ పర్యటనలు విజయవంతం చేయాలని ఆయన కోరారు.






# మధ్యాహ్నం భోజన కార్మికులకు రూ. 10వేలు ఇవ్వాలి

ఎల్లారెడ్డి, నవంబర్ 17 (ప్రజా జ్యోతి) : మధ్యాహ్న భోజన ఏజెన్సీల సమస్యలు పరిష్కరించాలని ఏజెన్సీ నిర్వాహకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తమన సమస్యలను పోస్టుకార్డుపై రాసి సీఎం రేవంత్రెడ్డికి పంపే కార్యక్రమం నిర్వహించారు. ఎల్లారెడ్డి మండల కమిటీ ఆధ్వర్యంలో సమస్యలను కార్డుపై రాసి పోస్టాఫీసులో వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లుల బకాయిలు రూ.8కోట్లకు పైగా ఉన్నాయన్నారు. వాటిని విడుదల చేయకపోవడంతో ఏజెన్సీలు అప్పులు చేసి విద్యార్థులకు భోజనాలు పెడుతున్నాయని వాపోయారు. ప్రతి విద్యార్థికి రూ.25 స్లాబ్ రేటు ఇవ్వాలని.. లేదా నిత్యావసర వస్తువులు కోడిగుడ్లు గ్యాస్ను ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రూ.10,000 వేతనం ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు సోఫియా, మండల అధ్యక్షురాలు హేమలత, సంగీత, బద్యానాయక్, విమల, అంజమ్మ, సోకబ్బి పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల
# నిర్మాణ పనులు ప్రారంభం

ఎల్లారెడ్డి, నవంబర్ 17 (ప్రజా జ్యోతి) ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులతో కలిసి సోమవారం ఎల్లారెడ్డి ఎంపీడీఓ తాహెరా బేగం ఇళ్ల నిర్మాణానికి ముగ్గు వేసి పనులు ప్రారంభించారు. ఎల్లారెడ్డి మండల పరిధిలోని జన్కంపల్లి కుర్దు గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు చందనగిరి మౌనిక ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పరచి నిర్మాణ విధానాన్ని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో ప్రకాష్, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు సంతోష్ తదితరులు ఉన్నారు.

# విచ్చలవిడిగా ఏరులై పారుతున్న కల్తీ కల్లు...?

- మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు నిద్ర లేస్తారా లేదా..?
- ఎక్సైజ్ శాఖ అటువైపు ఊసే లేదు..?
- విచ్చలవిడిగా కల్తీతో కుటుంబాల్లో కల్లోలం..!
- పేద మధ్యతరగతి వాళ్ళు టార్గెట్ చేస్తున్న వైనం..?
- యువత వ్యసనానికి అలవాటు..?
- పట్టించుకోని ఎక్సైజ్ శాఖ..?
- తనిఖీల పేరుతో కాలయాపన..?
- కల్తీ బాబులకు మూడు పువ్వులు ఆరు కాయలు



బిక్కనూరు, నవంబర్ 17 (ప్రజా జ్యోతి) : బిక్కనూరు మండల పరిధిలో నీ కల్లు దుకాణంలో విచ్చలవిడిగా కల్తీ కల్లు, ఏరులై పారుతుంది. పట్టించుకునే నాధులే లేక కల్తీ మందు బాబులకు మూడు పువ్వులు ఆరు కాయలు గా చలామనవుతున్నారు. వీరికి రాజకీయ అండదండలు ఉన్నాయా లేక అధికారుల అండదండలతో రోజురోజుకు పేట్రేగిపోతున్న వైనం

*** కల్తీ కల్లు ఇలా తయారు..?**

వాస్తవంగా ఈ పరిధిలో ఉన్న దుకాణాలలో గీత కార్మికులు నికార్సేన కళ్ళు ప్రతిరోజు 30 నుండి 40 లీటర్లు మాత్రమే అని సమాచారం. అయితే తదుపరి కల్తీ బాబులు ఈ యొక్క సహజమైన కళ్ళు లో అన్ఫజోలం, డైజీ ఫామ్, యూరియా, నిద్ర మాత్రలకు వాడే రెస్టిల్ 05, 010, ఈస్ట్, పేస్ట్ డబ్బాలు లాంటి వ్యర్థ పదార్థాలతో ఏర్పాటు చేసిన ద్రవపదార్థాన్ని కల్లుగా మార్చి రోజుకు ఈ యొక్క పరిధిలో ఉన్న దుకాణాలలో సుమారు 3 లీటర్ల నుండి 5వేల లీటర్ల వరకు కల్తీకలు తయారుచేసి అమ్ముతున్న వైనం?

*** ప్రభుత్వ ఆదాయానికి గండి**

ఈ పరిధిలో ఎక్సైజ్ శాఖ హుసే లేక మందు బాబులకు మూడు పువ్వులు ఆరు కాయలుగా రోజురోజుకు పేట్రేగిపోదు కల్తీ మయంగా మభ్యపెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ , యువతను చెడు దారి పట్టిస్తూ, ప్రజలకు నాణ్యమైన కళ్ళు అమ్మ లేక, ముస్తేదారులు వారికి నచ్చిన వారిని పెట్టుకొని ఇష్టం వచ్చినట్టు దుకాణాలను నడిపిస్తూ ప్రభుత్వానికి సంబంధం లేని విధంగా, ఎక్సైజ్ శాఖ కళ్ళు కప్పి, ప్రజల ప్రాణాలతో చలాట మాట్లాడుతున్న వైనం.

*** రోడ్డుకు ఇరువైపులా..!**

కల్తీ విచ్చలవిడిగా విచ్చలవిడిగా ఏరులై పారుతుంది. జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఈ తతంగం జరుగుతున్న పట్టించుకున్న వైనం లేకపోలేదు. ఎక్సైజ్ శాఖ అటువైపు ఊసే లేదు,

*** రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలలో కల్లోలం..?**

కల్తీ కళ్ళు సేవించి డ్రైవింగ్ చేస్తూ రాష్ట్ర రోడ్డుపై అనేక రోడ్డు యాక్సిడెంట్లు జరుగుతున్న సందర్భాలు అనేకం అయినా ఈ యొక్క కల్తీకి అడ్డుకట్ట వేయలేని వైనం, ఇలా కల్తీకల్లు సేవించి వాహనాలు నడిపి ఇటు మందుబాబులు అటు రోడ్డుపై ప్రయాణించే ప్రజలు చాలా సందర్భాలలో రోడ్డు ప్రమాదాలకు గురైన సందర్భాలు లేకపోలేదు..?

*** ఎక్సైజ్ శాఖ ఏం చేస్తోంది..?**

కాలయాపన చేస్తున్న ఎక్సైజ్ శాఖ ఆ దుకాణాలపై అతి ప్రేమ ఎందుకు, మిగతా షాపులపై సవతి ప్రేమ చూపిస్తూ, ఆ యొక్క గ్రామాల పరిధిలో ఉన్న ముస్తేదారులతో కుమ్మక్కయ్యారా..? అని అనుమానాలు ప్రజలను రేకెత్తిస్తున్నాయి. దీనికి సమాధానంగా ఇప్పుడైనా ఎక్కడైనా ఏ షాప్ లోనైనా తనిఖీలు చేసిన సందర్భంగా లేవు? చేసిన నామమాత్రం గానీ తనిఖీల పేరుతో కాలయాపన?

*** ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకున్న సందర్భాలు..?**

కల్తీ కల్లు ఏరులై పారుతున్నప్పటికీ జిల్లా కేంద్రానికి కూతవీడు దూరంలో ఉన్న ఎక్సైజ్ శాఖ అధికారులు కానీ ప్రొహిబిషన్ అధికారులు ఎవరు కూడా కన్నెత్తి చూడని వైనం..? సామాన్య మధ్యతరగతి పేద కుటుంబాలు రోడ్డు పాలవుతూ ఆరోగ్యం దెబ్బతిని కుటుంబాలలో, గొడవలకు అనేక కారణాలను రేకిస్తున్న కల్తీకల్లు పై చర్యలు ఎక్కడ? ఇప్పటివరకు ఎక్సైజ్ శాఖ ఆ పరిధిలో ఉన్న దుకాణాలపై కేసులు చేసిన దాఖలాలు లేవు ఎందుకని నికార్సైన కళ్ళు అమ్ముతున్నారని ప్రజలను మభ్యపెడుతున్న ముస్తేదారులు?

*** సమయపాలనకు అడ్డు అదుపు లేదు..?**

సమయపాలన విషయానికి వస్తే ఇష్టం వచ్చిన సమయానికి తీయడం వారికి నచ్చిన అర్ధరాత్రి సమయంలో కూడా కళ్ళు దుకాణాలు ఏదేచ్ఛగా నడిపిస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వానిబంధనలను తుంగలో తొక్కి, ఇష్టానుసారంగా సమయపాలన లేకుండా పట్టించుకున్న దాఖలాలు లేవు

*** యువత పెడదారి పడుతుంది..?**

యుక్త వయసు రాగానే నేటి సమాజంలో యువత వ్యసనాలకు అలవాటు పడి మద్యంపై లేదా కల్లు ను తోటి మిత్రులతో యువకులు సేవించడం వలన వ్యసనానికి అలవాటు పడి ఇటు చదువులు సరిగ్గా చదవక, విద్య ఉపాధి అవకాశాలకు దూరమంటూ కుటుంబాలలో తల్లిదండ్రులకు భారంగా మారి, రోజురోజుకు చెడిపోతున్న యువత,

*** జిల్లా పాలన అధికారి స్పందించేనా..?**

ఇప్పటికైనా యువతని చెడుదారి పట్టనీయకుండా ప్రభుత్వ పాలన అధికారి తక్షణమే చర్యలు తీసుకొని కల్తీ దుకాణాలను తనిఖీ చేయించి శాంపిలను సేకరించి తక్షణమే దుకాణాలను సీజ్ చేయవలసిందిగా మేధావి వర్గం భావిస్తోంది.

# రేవంత్ మార్క్.. చరిత్రలో సుస్థిరం..!

* డా. పోలం సైదులు
ఎంఏ, బిఈడి, పిహెచ్డి,

రామారెడ్డి, నవంబర్ 17 (ప్రజా జ్యోతి) : ఎక్కడో మారుమూల పల్లెలో జన్మించిన ఎనముల రేవంత్ రెడ్డి ఎలాంటి రాజకీయ కుటుంబ నేపథ్యం లేకున్న తానే రాజకీయ బాటపట్టి 53 ఏళ్లకే రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి చేపట్టారంటే సాధారణమైన విషయమేమీ కాదు. ఆయనకు సమాజంపట్ల అవగాహన,సాధించాలనే తపన, కార్యదీక్షత, నిరంతర కృషి,పట్టుదల కలిగి ఎన్నోఅవమానాలు,అవహేళనలకు,ఇబ్బందులకు గురిచేసిన ఎక్కడ ధైర్యం కోల్పోకుండా మహాసముద్రంలాంటి జాతీయా కాంగ్రెస్ పార్టీలో ఎందరో,హేమాహెమీలున్నా కూడా తన చాతుర్యంతో పార్టీపగ్గాలు చేతబట్టి,తనదైన శైలిలో పాదయాత్ర ద్వారా ప్రచార కార్యక్రమాలు కొనసాగించి, నీళ్ళు, నిధులు, నియామకాలనే పేరుతో అధికారం చేపట్టిన కేసీర్ ప్రభుత్వం పదేళ్ళ పాలనలో నియామకాలు వేయకపోగా, నీళ్లపేరుతో నిధులను కమీషన్ పేరుతో మూటగట్టుకున్నారని ఘటైనా విమర్శలుచేస్తూ, కేసీర్ ఉండటానికి ప్రగతిభవన్ నిర్మించి, దానిచుట్టుతా ముళ్ళకంచ వేసి పోలీసులతో కాపలగావిస్తూ, ప్రజలకు అందుబాటులో లేకుండా నియంతపాలన కొనసాగిస్తున్నాడని విమర్శిస్తూ,అధికారంలోకి రాగానే మూళ్ళకంచెలను బద్ధలుకొట్టి, ప్రగతి భవన్ కు అంబెడ్కర్ భవన్ గా మారుస్తామంటూ,ఆరు గ్యారంటీలను అమలుపరుస్తామంటూ ప్రచారంచేస్తూ.. అనతికాలంలోనే పార్టీని అధికారంలోకి తెచ్చి,అది నాయకత్వాన్ని మెప్పించి రాష్ట్ర అత్యున్నత పదవి అయిన ముఖ్యమంత్రి పీఠం అధిరోహించడం చరిత్రలోనే గొప్ప అధ్యాయమని చెప్పడంలో ఇలాంటి అతిశయోక్తి లేదు.మొన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎన్నిక,నిన్న జూబ్లీహిల్స్



ఉపఎన్నిక గెలుపుతో రేవంత్ రెడ్డి రాష్ట్రంలో మరియు అంతర్గతంగా కాంగ్రెస్ పార్టీలో తనకెవ్వరు సాటిలేరని నిరూపించుకుంటూ,తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడని చెప్పవచ్చు.ఎక్కడైనా ఇలాంటి ఉపఎన్నిక సంభవించినప్పుడు సానుభూతి పనిచేస్తుంది.అలాంటి ఈ నియోజకవర్గంలో పోలైన ఓట్లలో 51 శాతం పొంది తన ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాగంటి సునీతపై 24,729 ఓట్ల మెజారిటీతో గెలుపొందడం వెనకాల చాలాసమీకరణాలు,వ్యూహాలు,ఎత్తుగడలున్నాయానడం అందరికి తెలిసిందే.కానీ,మొదటినుండి రేవంత్ రెడ్డి అనుసరించినతీరుయే గెలుపుకు నాంది అని చెప్పవచ్చు. ఎప్పుడైతే ఉపఎన్నిక రాబోతున్నదని తెలిసాక ఆ స్థానాన్ని ఎలాగైనా తమ ఖాతాలో వేసుకోవాలని నిర్ణయించుకొని, ప్రత్యేకంగా ఆ నియోజకవర్గంపై దృష్టి కేంద్రికరించి ఉపఎన్నిక నోటిఫికేషన్ కు ముందే దాదాపు 200 కోట్లు రూపాయలు విడుదలచేసి గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో నిర్లక్ష్యానికి గురైన అంశాలపై దృష్టిపెట్టడం మొదటిఎత్తయితే,42 శాతం బీసీ రిజర్వేషన్ ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్,బిజెపి పార్టీలు ఓసీలకు టికెట్లు కేటాయిస్తే,కాంగ్రెస్ పార్టీ బీసీకి చెందిన నవీన్ యాదవ్ కు అధిష్టానంతో మెప్పించి టికెట్లు వచ్చేటట్లు చేయడం మరో ఎత్తు.ఈ నియోజకవర్గంలో ముస్లీంలు, సినీ కళాకారులు,కమ్మ సామాజికవర్గం వారు అధికంగా ఉండటంతో దాన్ని దృష్టిలో ఉంచుకొని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి అందుబాటులో లేకున్నా సినీ కార్మికులతో బహిరంగసభ ఏర్పాటుచేసి టికెట్లు పెంచుకోవడానికి ఓకే అంటూనే అదనపు ఆదాయంలో 20% సినీ కళాకారులకు ఇవ్వాలని చెబుతూ,ప్రభుత్వం తరపున పదికోట్లు ఇవ్వనున్నట్లు తెలియజేశారు. అలాగే ఈ నియోజకవర్గంలో ఆంధ్ర సెటిలర్స్ ఎక్కువగా ఉండటంతో నందమూరి తారకరామారావు విగ్రహం నెలకొల్పుతానని హామీ ఇవ్వడం,ముస్లీం మైనారిటీ ఓట్లను ఆకర్శించడానికి అప్పటికప్పుడు అజారుద్దీన్ నుఎమ్మెల్సీగా నియమించి,మంత్రిపదవి కేటాయించి,విజయవంతమయ్యారని చెప్పవచ్చు. ఇరుపార్టీలు తమ బలగానంత ప్రచారకార్యక్రమంలో నిమగ్నమైన,ముఖ్యమంత్రి హోదాలో సైతం సభలు, సమావేశాలు నిర్వహిస్తూ వివిధ డివిజనల్ లో విస్తృతంగా ప్రచారం చేయడం ఈ గెలుపుకు కారణం అయింది.ఈ ఎన్నికను రాష్ట్రమంతా కాంగ్రెస్ పార్టీ రెండేళ్ల పాలనకు రెఫరెండంగా భావించడంతో అందులో సైతం విజయంసాధించి త్వరలో జరగబోయే స్థానికసంస్థల ఎన్నికలకు విజయ భరోసానిస్తూ,తనపదవికి ఎలాంటి డోకా లేదని రుజువుచేస్తూ,మరోపర్యాయం అధికారం కోసం అడుగులు పడ్డాయని చెప్పకనే చెప్పారని చెప్పవచ్చు. ఒక్కసారి రేవంత్ రెడ్డి చరిత్రలోకి వెళ్ళితే ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా,ప్రస్తుత నాగర్ కర్నూలు జిల్లాలోని వంగూరు మండలంలోగల మారుమూల గ్రామం కొండారెడ్డిపల్లిలో నవంబర్ 8,1969 లో నరసింహ్మ, రామచంద్రమ్మ దంపతులకు జన్మించిన రేవంత్ విద్యాభ్యాసంలోనే విద్యార్థిసంఘాలల్లో చురుకుగా, పాల్గొంటూ, రాజకీయ ఓనమాలు నేర్చుకున్నారని చెప్పవచ్చు.ఆ తరువాత 2006లో మిడ్జిల్ మండలం నుండి జడ్పిటిసిగా పోటీచేసి విజయం, సాధించారు. తర్వాతి సంవత్సరం 2007లోనే శాసనమండలికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి గెలవడం,2009లో జరిగిన శాసనసభ ఎన్నికల సందర్భంలో టిడిపిపార్టీలో చేరి తన అచ్చంపేట నియోజకవర్గం ఎస్సి రిజర్వడ్ కావడంతో కొడంగల్ నియోజకవర్గం నుండి పోటీచేసి తన ప్రత్యర్థి రావులపల్లి గురునాథ్ రెడ్డిపై 14,694 ఓట్ల మెజార్టీతో తొలిసారిగా గెలిచి ఎమ్మెల్యగా గెలవడం,2014లో రెండోసారి అదే నియోజకవర్గంలో నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది,2014లో టిడిఎల్పి ఫ్లోర్ లీడర్ గా నియామకమై 2015 మే లో శాసనమండలి ఎన్నిక నేపథ్యంగా ఆంగ్లో ఇండియన్ నామినేటెడ్ ఎమ్మెల్యే ఎల్విస్ స్టీఫెన్ సన్ కు డబ్బులివ్వ జూపారనె ఆరోపణతో జైలుకెళ్ళి జూన్ 30న బెయిల్ తో బయటికివచ్చి,2017అక్టోబర్ లో టీడీపీకి రాజీనామాచేసి కాంగ్రెస్ లో చేరి 2018లో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్గా ఎన్నికై డిసెంబర్లో జరిగిన ఎన్నికలో కొండగల్ నుండి పోటీచేసి ఓడిపోవడంతో వెంటనే 2019 సంవత్సరంలో మేలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజిగిరి నియోజకవర్గం నుండి పోటీచేసి గెలుపొందడం జరిగింది.ఢిల్లీలో చక్రంతిప్పి 2021 జూన్ 26న తెలంగాణ పిసిసి అధ్యక్షుడు నియామకమై,జులై 7న తెలంగాణ కాంగ్రెస్ వ్యవహార ఇంచార్జి మాణిక్యం ఠాగూర్ సమక్షంలో అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.2023 శాసనసభ ఎన్నికలలో కొడంగల్,కామారెడ్డి రెండు నియోజకవర్గాలలో పోటీచేసి కొడంగల్ నుండి గెలుపొంది,



డా. పోలం సైదులు

కామారెడ్డిలో ఓడిపోయి మొత్తం 119నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీని 64స్థానాలలో గెలిపించడంతో కాంగ్రెస్ శాసనసభా పక్షం రేవంత్ ను సీఎల్పీ నేతగా,రాష్ట్ర సీఎం గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో 2023 డిసెంబర్ 7న రాష్ట్రంలో రెండవ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. ప్రచారంలో భాగంగా తానిచ్చిన హామీలను క్రమంగా నెరవేర్చుకుంటూ ప్రజల మన్ననలు పొందుతున్నారని చెప్పవచ్చు.మొన్న గద్దర్ ప్రథమ వర్ధంతికి హాజరై సినీ కళాకారులకిచ్చే నంది అవార్డులకు గద్దర్ అవార్డులుగా నామకరణం చేయడం, నిన్న అకాలమరణం పొందిన తెలంగాణా సాహితీ వేత్త అందేశ్రీ పట్ల చూపిన చొరవను యావత్తు సాహితీలోకాన్ని అబ్బురపరచిందని చెప్పవచ్చు.ఏది ఏమైనా ముఖ్యమంత్రి అంటే ఒక సాధారణ,మన పక్కింటి మనిషిగా ఉంటాడనే నమ్మకాన్ని కలగజేస్తూ, పాలనలో సైతం తనదైనశైలిలో ముద్రవేసుకుంటూ వెళ్ళుతున్నారని చెప్పవచ్చు. ఇలాగే రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతూ, ప్రజలకిచ్చిన హామీలను నెరవేరుస్తూ అందరి మన్ననలు పొందాలని కోరుకుందాం.



## స్థలం ఆక్రమణపై విచారణ చేపట్టిన డిఎల్పీవో

నాగిరెడ్డిపేట్, నవంబర్ 17(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో ఆక్రమణ గురైన గల 498,508 సర్వే నెంబర్ల భూములపై మంగళవారం డిఎల్పీవో సురేందర్ విచారణ చేపట్టారు. ఈ సర్వే నెంబర్ లో గల భూములను కొందరు ఆక్రమించారని భూ యజమాని ప్రవీణ్ హై కోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టి ఈ నివేదికను కలెక్టర్ సమర్పిస్తామని డిఎల్పీవో తెలిపారు.

## దంత సంరక్షణపై విద్యార్థులకు అవగాహన

ఎడపల్లి, నవంబర్ 17 (ప్రజాజ్యోతి) : సంగారెడ్డిలోని ఏంఎన్ ఆర్ డెంటల్ కాలేజీకి చెందిన డెంటల్ విద్యార్థిని మల్క రిషిత ఆధ్వర్యంలో ఏఆర్పి క్యాంపులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దంతాల సంరక్షణ ప్రాముఖ్యతపై రిషిత వివరించారు. తర్వాత పాఠశాలలోని 70 మంది విద్యార్థులకు టూత్ బ్రష్లు, పేస్ట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్క స్వామి, మహబూబ్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ఆదేశంతో రెండు గ్రామాలలో
# సిఎంఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ

*** డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి**



నిజామాబాద్ రూరల్, నవంబర్ 17 (ప్రజా జ్యోతి) : సిరికొండ మండలంలోని గడ్కోల్, ముషీర్‌నగర్ గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ఆదేశాల మేరకు డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి లబ్ధిదారుల ఇళ్లకే వెళ్లి చెక్కులను అందజేయడం ప్రత్యేకతగా నిలిచింది. గడ్కోల్ గ్రామంలో నలుగురు లబ్ధిదారులకు మొత్తం రూ. 1లక్ష 50వేలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేయగా, దీనితో కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో వైద్య చికిత్సలు, ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో ఈ నిధులు ఎంతో ఉపయోగపడతాయని లబ్ధిదారులు పేర్కొన్నారు. అనంతరం ముషీర్‌నగర్ గ్రామానికి చేరుకున్న భాస్కర్ రెడ్డి, అక్కడ ముగ్గురు లబ్ధిదారులకు రూ. 1లక్ష 50వేలు విలువైన చెక్కులను అందించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. "ఎమ్మెల్యే భూపతి రెడ్డి ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. అవసరమైన చోట సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ ద్వారా వెంటనే సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రజల సమస్యలు వచ్చిన వెంటనే మా దృష్టికి తీసుకువస్తే త్వరితగతిన స్పందిస్తాం" అని తెలిపారు.గ్రామాల్లో ప్రజల అభ్యర్థనలు, సమస్యలను కూడా ఆయన ప్రత్యేకంగా తెలుసుకున్నారు. చెక్కుల పంపిణీతో పాటు లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే ఇతర పథకాల గురించి కూడా భాస్కర్ రెడ్డి వివరించారు.కాంగ్రెస్ నాయకులు,ఏఎంసీ డైరెక్టర్ సంపత్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ మామిడి రాములు, భానుచందర్, రమేష్ రెడ్డి, జై భాస్కర్, అఖిల్ యాదవ్, బసంత్, తలారి హేమంత్, నరేష్, గుర్రాల రంజిత్, లిబియా, సంజీవ్, ముషీర్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు దేగవత్ మోహన్ నాయక్, ఎస్ టి సెల్ నాయకుడు సంతోష్ నాయక్, మాలవత్ మోడీ రామ్, బట్టు నందకిషోర్, తారా సింగ్, ఎర్రల రమేష్, గురుజల నరేందర్, జంగాలి గంగాధర్, నాసిలాల్, దేగవత్ రాములు, ధోని, మోహన్ స్థానిక ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సిరికొండ మండలంలో ప్రభుత్వం ప్రజల కోసం తీసుకుంటున్న సంక్షేమ చర్యలకు ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారని నాయకులు తెలిపారు.




# మద్యం తాగి వాహనం నడిపితే జైలుకే

ఇందల్వాయి, నవంబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్) : మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్షతోపాటు జరిమాణాలు తప్పవని వాహనదారులు జాగ్రత్త పాటించాలని ఎస్సై సందీప్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో గల డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా మద్యం సేవించి ముగ్గురు పట్టుబడ్డట్లు ఆయన తెలిపారు. పట్టుబడ్డ వారిలో నాయిని సుమన్, సంఘం శ్రీకాంత్, లింగ సాయికుమార్, ముగ్గురు యువకులు ని పట్టుకొని కోర్టులో హాజరు పరచగా స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్, నిజామాబాద్ న్యాయమూర్తి వారి ముగ్గురు వ్యక్తుల పైన 7 రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందన్నారు. ఇంకో ఇద్దరికీ 10,000 చొప్పున జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు. తాగి వాహనం నడపడం చట్టరీత్యా నేరమని తాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకొని చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని తెలిపారు.



## ఎమ్మెల్యే ఆదేశంతో ఇల్లు కాలిపోయిన వారికి
# నిత్యావసర వస్తువులు అందించిన వెల్మ భాస్కర్ రెడ్డి

నిజామాబాదు రూరల్, నవంబర్ 17 (ప్రజా జ్యోతి) : సిరికొండ మండలంలోని సర్పంచ్ తండాలో జరిగిన అగ్నిప్రమాదం స్థానికులను కలచివేసింది. మెగావత్ సరదా (లక్ష్మి) ఇంటిలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా అకస్మాత్తుగా అగ్ని అంటుకుంది. క్షణాల్లో మంటలు విస్తరించడంతో ఇంటిలోని గృహోపకరణాలు, నిత్యవసర సరుకులు పూర్తిగా కాలిపోయాయి. కుటుంబం తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులో పడింది. ఈ ఘటన విషయం తెలుసుకున్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ఆదేశాల మేరకు డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి సోమవారం సంఘటన స్థలాన్ని సందర్శించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. భాస్కర్ రెడ్డి ప్రత్యేకంగా రూ. 5వేల ఆర్థికసహాయం అందించడంతో పాటు నిత్యావసర సరుకులను కూడా అందజేశారు. బాధిత కుటుంబం తాత్కాలికంగా ఇబ్బందులు ఎదుర్కోకుండా పార్టీ తరఫున అన్ని విధాలా సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా మెగావత్ సరదా నివాసానికి కొత్త ఇల్లు అవసరమని గుర్తించిన భాస్కర్ రెడ్డి, వెంటనే ఎమ్మెల్యే భూపతి రెడ్డితో మాట్లాడి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని కుటుంబానికి భరోసా ఇచ్చారు. ప్రభుత్వ పథకాల ద్వారా త్వరితగతిన ఇల్లు సాంక్షన్ అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల బుచ్చన్న, భానుచందర్, కిషోర్ గౌడ్, గౌస్ ఉద్దీన్, ఆకుల జగన్, బంజారా సేవా సంఘం మండల అధ్యక్షుడు రూప్ సింగ్ నాయక్, భూక్య సంతోష్, బాణావత్ మోజీరామ్, చంద్ర గౌడ్ హేమంత్ భాస్కర్ ఫారూఖ్ ఆకుల శ్రీను సామెల్ యూత్ ఉపాధ్యక్షుడు జీవన్, జయరాం జాదవ్, తిరుపతి, రవి నాయక్, లింబ నాయక్, చంద్ర, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## మా ఇళ్ళ మధ్య లో
# వైన్ షాప్ వద్దని మహిళల ధర్నా

కమ్మర్ పల్లి, నవంబర్ 17, ప్రజా జ్యోతి : పిల్లల భవిష్యత్తు,యువత లో పెరుగుతున్న వ్యసనాల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని వైన్స్ షాప్ మా కాలనీలో మా ఇళ్ళ మధ్య లో మహిళలు నిరసన తెలిపారు. కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ రోడ్డు చివర కొత్తగా ప్రారంభం కానున్న వైన్స్ షాప్ వలన ఇబ్బందులు వస్తాయని మహిళలు రోడ్డుపైకి వచ్చి ధర్నా చేశారు.ఇక్కడ మేము కుటుంబాలతో ఉంటున్నాం. పాఠశాలకు వెళ్లే మా పిల్లలు ప్రతిరోజూ ఈ రోడ్డునే వెళ్లలిశి ఉందని ఇక్కడ మద్యం దుకాణం పెడితే సమస్యలు తలెత్తడం ఖాయం అని కాలనీ మహిళలు మండిపడ్డారు. ధర్నా సమయంలో పెద్ద సంఖ్యలో మహిళలు,యువతులు పాల్గొని నినాదాలతో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు.వెంటనే స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మహిళలను శాంతింప ప్రయత్నం చేశారు.సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వైన్స్ షాప్ ఏర్పాటు నిలిపివేయాలని మహిళలు పోలీసులకు కోరారు. గ్రామంలో శాంతి, భద్రతా సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, విద్యార్థులు,ఉద్యోగులు, కుటుంబాలపై ప్రభావం పడుతుందని చెబుతూ ఈ కాలనీ నుండి వైన్ షాప్ తొలగించకపోతే కాలనీ మహిళలు తమ రాస్తారోకోను చేస్తామని తెలిపారు.వైన్స్ షాప్ యజమానులు నిర్ణయాన్ని మార్చుకునే వరకు వెనక్కి తగ్గబోమంటూ వారు స్పష్టంచేశారు. ఈ ఘటనతో ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది.విషయం పై సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో
# కాంగ్రెస్ అనైతిక పద్ధతులు అవలంబించింది

*** మాజీ తెలంగాణ ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ విమర్శ**

నిజామాబాద్ రూరల్ నవంబర్, 16 (ప్రజా జ్యోతి) : నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నేత, రాష్ట్ర మంత్రి కేటీఆర్ నేతృత్వాన్ని ప్రశంసించిన మాజీ ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, జూబ్లీహిల్స్ ఎన్నికల పై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. గోవర్ధన్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కేటీఆర్ నాయకత్వంలో పోరావూరి పోరాటానికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బిజెపి, ఎంఐఎం, సిపిఐ, సిపిఎం, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గుండాయిజం, రౌడీయిజం, ఆడవాళ్లను బెదిరించడం భారీ మొత్తంలో డబ్బుల పంపిణీతో విజయం సాధించిందని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని అవమాన పరుస్తూ ఓటర్లను బెదిరించడం, మైనర్ పిల్లలను తీసుకువచ్చి ఓట్లు వేయించుకోవడం, లాలించడం వంటి చర్యలు చోటుచేసుకున్నాయని గోవర్ధన్ తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో రైతందానికి రైతుబంధు, బోనస్ ఆడవాళ్లకు ఇస్తానన్న నాలుగు వేల పెన్షన్ ఇవ్వలేదన్నారు, ఇందిరమ్మ ఇండ్లలో అవినీతి 50వేల రూపాయలు ఇస్తేనే ముగ్గు పోస్తామని అంటున్నారని విమర్శించారు. రెండు బిల్లులు వచ్చి మూడో బిల్లు రావటం లేదు, దానిని పట్టుకున్న కాంట్రాక్టర్లు 20 ట్రిప్పుల ఇసుక పరిమిషన్ తీసుకొని 100 ట్రాక్టర్ల ఇసుక, మొరం దోపిడి జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు రాణి చాలామంది బాధపడుతున్నారని అన్నారు. రైతు చనిపోతే రైతుబంధు దిక్కులేదు గతంలో కేసీఆర్ పరిపాలన ఏ విధంగా ఉందని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలిచినామని సంకలు గుద్దుకుంటున్నారు, కానీ అది గెలుపు కాదు అది వాపు అని అన్నారు. వచ్చే మూడు సంవత్సరాలలో ప్రజలు తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేల స్థానంలో ఎలక్షన్ వస్తదని ఆయన జోష్యం చెప్పారు. ఆ ఎలక్షన్ లో ఏ విధంగా ముందుకు వెళ్లాలి అని కార్యకర్తలకు తెలియజేశారు. ఏది ఏమైనా మన పార్టీ అధినేత కేటీఆర్ ధైర్యం, నిజాయితీ, పోరాటపట్టిమ, మన పార్టీ కార్యకర్తలు నేర్చుకోవాలని అన్నారు. మన పార్టీ అధినేతగా భావిస్తూ, ఆయన చూపిస్తున్న అభివృద్ధి దిశను మేమంతా అనుసరిస్తున్నాం. కానీ కాంగ్రెస్ మాత్రం అనైతిక రాజకీయాలతో ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తోంది. జూబ్లీహిల్స్ ఎన్నిక పూర్తిగా డబ్బు రాజకీయాల పరాకాష్ట," అని ఆయన అన్నారు. ఎన్నికల వ్యవస్థను కాపాడాలంటే ఇలాంటి ఘటనలపై ఎన్నికల సంఘం అత్యంత కఠినంగా వ్యవహరించాలని గోవర్ధన్ డిమాండ్ చేశారు. ప్రజలు ఈ అవినీతిపరమైన రాజకీయాలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. విలేకరుల సమావేశానికి టీఆర్ఎస్ నాయకులు, మండల అధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్, గడ్కోల్ భూషణ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఆయిత ఫిలిప్, తూంపల్లి సింగిల్ విండో వైస్ చైర్మన్ అబ్బాస్, సిరికొండ మాజీ సింగిల్విండో చైర్మన్ ఈ జాప్ గోపాల్, బాజిరెడ్డి రమాకాంత్, గ్రామ శాఖ అధ్యక్షులు తినేటి నర్సారెడ్డి, మహేందర్, సురేందర్, మాజీ సర్పంచులు పోడెడ్ల రమేష్, ఎన్నం రాజారెడ్డి, కనుక శ్రీనివాస్, గంగ నర్సయ్య, పద్మ దేవేందర్, బాలామణి మల్లేష్, ఉప సర్పంచ్ రమేష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమేష్, రావుట్ల మాజీ సర్పంచ్ రఘు, మాజీ మండల మైనార్టీ అధ్యక్షుడు అన్సారీ, బాడాల సంతోష్, తోట బాలరాజు, బాడాల గంగాధర్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లకు
# సంబంధించి స్పీకర్ కీలక నిర్ణయం

హైదరాబాద్: ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లకు సంబంధించి తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కీలక నిర్ణయం తీసుకున్నారు. విచారణలో వాదనలకు అవకాశం ఇస్తూ షెడ్యూల్‌ను ప్రకటించారు. ఈ నెల 19న తెల్లం వెంకట్రావు, సంజయ్‌పై దాఖలైన పిటిషన్లకు సంబంధించి వాదనలు వింటారు. 20వ తేదీన పోచారం, అరికెపూడి గాంధీపై దాఖలైన పిటిషన్లకు సంబంధించిన వాదనలకు అవకాశం ఇచ్చారు. ఇరు వర్గాల తరపు న్యాయవాదుల వాదనలను స్పీకర్



వింటారు.

### సుప్రీంలో విచారణ..

తెలంగాణలో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ అంశంపై సర్వోన్నత న్యాయస్థానం తెలంగాణ స్పీకర్‌కు మరో 4 వారాల గడువు ఇచ్చింది. ఈలోపు నిర్ణయం తీసుకోవాలని సూచించింది. కేసు విచారణను కూడా 4 వారాలకు వాయిదా వేసింది. ఈ క్రమంలో ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించి వాదనలను వినేందుకు స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు.



## కారు అదుపుతప్పి ఒకరి మృతి

నిజాంబాద్ రూరల్, నవంబర్ 17 (ప్రజా జ్యోతి) : ధర్పల్లి మండలం మైలారం గ్రామానికి చెందిన గుండా బాలచందర్ (23)సం: డిచ్పల్లి మండలం కోరట్పల్లి మైలారం వాగులో కారు అదుపుతప్పి మృతి చెందాడు. డిచ్పల్లి ఎస్సై షరీఫ్ అందించిన వివరాల ప్రకారం ధర్పల్లి మండలం మైలారం గ్రామానికి చెందిన గుండా బాలచందర్ ఆదివారం మధ్యాహ్నం ఇంట్లో నుండి బయటికి వెళ్ళాడు సోమవారం ఉదయం దాదాపు 8 గంటల సమయంలో కోరటుపల్లి మైలారం వాగులో ఒక కారు పడి అందులో వ్యక్తి చనిపోయాడు అని తెలిసి మృతుని తల్లి విజయ వెళ్లి చూడగా చనిపోయిన వ్యక్తి తన కుమారుడు బాలచందర్ అని గుర్తించి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై షరీఫ్ తెలిపారు.



## జిన్నింగ్ మిల్లర్ల సమస్యలు పరిష్కరిద్దాం తెలంగాణకు రండి: సీసీఐని కోరిన మంత్రి తుమ్మల

హైదరాబాద్: తెలంగాణలో జిన్నింగ్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వ్యయసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. రైతుల పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు తెలంగాణ జిన్నింగ్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రకటించిన నేపథ్యంలో రైతుల, జిన్నింగ్ మిల్లర్ల సమ్యలపై చర్చించేందుకు మంగళవారం రాష్ట్రానికి రావాలని సీఐఐ సీఎండీ, ఇతర అధికారులను కోరారు. సచివాలయం నుంచి రాష్ట్ర సహకార సంస్థ చైర్మన్, సీఈవో, జిల్లా సహకార అధికారులతో మంత్రి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ సంబంధించి సీసీఐ తీసుకొచ్చిన నిబంధనల కారణంగా క్షేత్రస్థాయిలో రైతులు ఇబ్బందులు పడుతుండటం, జిన్నింగ్ మిల్లుల యజమానులు గిట్టుబాటు కావడం లేదంటుండటంతో నెలకొన్న గందరగోళానికి తెరదించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమీక్షలో విస్తృతంగా చర్చించారు. ఇప్పటికే ఈ విషయాన్ని కేంద్ర జౌళి శాఖమంత్రి గిరిరాజ్ సింగ్ దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి ఫలితం లేకుండాపోయిందని మంత్రి అన్నారు. పత్తి రైతుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని తక్షణమే జిన్నింగ్ మిల్లర్ల సమస్యల పరిష్కరించే దిశగా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి చొరవ చూపాలని కోరారు. రైతుల సంక్షేమమే ముఖ్యంగా డీసీవోలు, డీసీసీబీల పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. సోయాబీన్ సేకరణలో నాఫెడ్ తీసుకొచ్చిన ఆధార్ అథెంటికేషన్ నిబంధన కారణంగా రైతులు, కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని మార్క్ ఫెడ్ అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు.



# సీసీటీవీ మూడో నేత్రం : సీఐ బి. బిక్షపతి

నిజామాబాద్ రూరల్, నవంబర్ 17 (ప్రజా జ్యోతి) : సిరికొండ మండలం తాటిపల్లి గ్రామంలో భద్రతా పరంగా ముఖ్యమైన అడుగు వేస్తూ గ్రామ ప్రజలు ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలను సోమవారం ఉదయం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ధర్పల్లి సీఐ బి. బిక్షపతి, సిరికొండ ఎస్ఐ జె. రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై కెమెరాలను ప్రారంభించారు. గ్రామంలోని ముఖ్యమైన చౌరస్తాలు, వీధులు, పాఠశాల ప్రదేశాలు మరియు రాత్రి వేళల్లో అనుమానాస్పదంగా రాకపోకలు ఉండే ప్రాంతాల్లో ఈ కెమెరాలను గ్రామస్థుల సహకారంతో ఏర్పాటు చేశారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పర్యవేక్షణలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు పేర్కొన్నారు. కెమెరాల ప్రారంభోత్సవం అనంతరం సీఐ బిక్షపతి, ఎస్ఐ రామకృష్ణ గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలో జరిగే చిన్నచిన్న వివాదాల నుంచి రక్షణ చర్యల వరకు అన్ని విషయాలను ప్రజలు స్పష్టంగా వివరించారు. అధికారులు ఈ సందర్భంగా ముఖ్యంగా కొన్ని అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

*** డ్రంక్ అండ్ డ్రైవ్ పర్యవాసనాలు**

మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాంతకమని, కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి, మత్తు పదార్థాలు: గ్రామాల్లో అటువంటి అక్రమ రవాణా, వినియోగం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సైబర్ నేరాలు: బ్యాంక్ ఓటిపి, యూపీఐ మోసాలు, ఫేక్ కాల్స్, సోషల్ మీడియాలో స్కామ్‌ల గురించి ప్రజలను అప్రమత్తం చేశారు.సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం గ్రామ భద్రతను మరింత పెంపొందించడమే కాకుండా నేర నియంత్రణలో సిసిటీవీ మూడో నేత్రం కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు అభినందించారు. అనంతరం యువకులతో కలిసి మాట్లాడి వారికి వాలీబాల్ నెట్టు బహుమతిగా అందించారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని పోలీసుల సూచనలను ఆమోదించారు.



# బోధన్ రూరల్ పోలీసుల వినూత్న ఆలోచన..

## యువతకు సందేశమిచ్చిన కమిషనర్

*** కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా యూత్‌కు వ్యసనాల నుంచి దూరంగా ఉండేలా క్రికెట్ టోర్నమెంట్**

ఎడపల్లి , నవంబర్ 17 (ప్రజాజ్యోతి) : యువతను మత్తు పదార్థాలు, చెడు వ్యసనాల నుండి దూరంగా ఉంచేందుకు క్రీడల ద్వారా సానుకూల దారిలో నడిపించాలనే లక్ష్యంతో బోధన్ రూరల్, ఎడపల్లి, రెంజల్ పోలీస్ స్టేషన్ల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కి శనివారం ముగింపు కార్యక్రమం జరిగింది. ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లా పోలీస్ ట్రైనింగ్ మైదానంలో మొత్తం 26 జట్లతో ఈ టోర్నమెంట్‌ను వారం రోజుల పాటు నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఐపీఎస్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "యువత దేశ భవిష్యత్తు" అని అన్నారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక, మానసిక, నైతిక శక్తిని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. నేటి సమాజంలో యువత మత్తు పదార్థాల వైపు ఆకర్షితమవడం చాలా ఆందోళనకరం అని ఒక్కసారి వ్యసనాల్లోకి జారుకుంటే జీవితం నాశనం అవుతుందని అన్నారు. క్రీడలు మంచి మార్గంలో నడిపే సాధనాలు, మంచి స్నేహితులు, మంచి అలవాట్లు ఎన్నుకోవాలి" అని సందేశం ఇచ్చారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు కమిషనర్ బహుమతులు అందజేశారు. అలాగే క్రికెట్ టోర్నమెంట్ విజేత, రన్నరప్ జట్లకు ట్రోఫీలు, బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్, బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, బోధన్ ఎస్హెచ్ఓ వెంకట్ నారాయణ, రుద్రూర్ సీఐ కృష్ణ, ఎడపల్లి ఎస్సై రమా, బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి, రెంజల్ ఎస్సై చంద్రమోహన్, కోటగిరి ఎస్సై సునీల్, 26 జట్ల యువ క్రీడాకారులు, గ్రామ ప్రజలు, సబ్ డివిజన్‌కు చెందిన పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ సీతాకోక చిలుకలు ఎగరవు..!

**రంగు రంగుల సీతాకోక చిలుకలు... సుతారంగా రెక్కలు ఆడిస్తూ గాలిలో ఎగురుతుంటే భలే చూడముచ్చటగా ఉంటాయి కదా! అవి ఉదయాన్నే కాఫీ తాగుతున్నప్పుడో, ఏ సాయంత్రం వేళో... మీతో ఊసులాడితే! ఆ ఊహే ఎంత బాగుందో అనుకుంటున్నారా? అలా అనుకోవాల్సిన అవసరం లేదిక. ఎందుకంటే ఇప్పుడవి గృహాలంకరణలో భాగం అయిపోతున్నాయి. హాలు, బెడ్‌రూమ్, గార్డెన్... ఇలా ఇంట్లో మీకు నచ్చే ప్రాంతాల్లో అందంగా అమరిపోతున్నాయి. టీపాయ్, స్టూల్, టేబుల్... వంటి ఎన్నో రూపాల్లో దొరుకుతున్నాయి. చెక్క, క్రిస్టల్, వెదురు, గ్లాస్, రెజిన్ మెటీరియల్స్‌లో లభ్యమవుతూ ఇంటికి సరికొత్త ఆకర్షణను తెచ్చిపెడుతున్నాయి. ఆధునికతను జోడించుకుని ఆకట్టుకుంటోన్న ఇవి మీకూ నచ్చేస్తాయి. మార్కెట్‌లో అందుబాటులో ఉన్న ఈ ఫర్నిచర్‌ని మీ ఇంట్లోకి ఆహ్వానించేయండి మరి!**









